

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు

**విశాలాంధ్ర-పలాస:** విశాఖపట్నం నారాయణ కళాశాలలో చదువుతున్న పలాస ప్రాంతానికి చెందిన విద్యార్థులు జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ ఫలితాలు సాధించారు. గున్న శేఖర్ రాష్ట్రంలో 452 ర్యాంక్ సాధించగా కేంద్రంలో 3485 ర్యాంక్ సాధించారు. పోట్నూరు హితన్‌సాయి రాష్ట్ర స్థాయిలో 479 ర్యాంక్ సాధించారు. తమ్మినాన అమృత 4466 ర్యాంక్ సాధించారు. వీరికి పలాస డివిజన్ నారాయణ కళాశాల ఎ.జి.ఎం బమ్మిడి నారాయణ, ప్రిన్సిపాల్ ఉప్పాడ వెంకటేశ్వరరావులు అభినందనలు తెలిపారు.

## అచ్చెన్న మెజార్టీ లక్ష్యంగా పనిచేస్తా... టిడిపిలో చేరిన కోట రాముురెడ్డి

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి :** టెక్కలి నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రథసారథి కింజరాపు అచ్చెంనాయుడు విజయంతో పాటు మెజారిటీ లక్ష్యంగా పనిచేస్తానని సీనియర్ జర్నలిస్ట్ కోట రాముురెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం నాడు నిమ్మడ స్వగృహంలో అచ్చం నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గం లో అభివృద్ధి ఏదైనా జరిగిందా అంటే అది అచ్చం నాయుడు అని తెలిపారు. అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అచ్చం నాయుడుకు అండగా నిలవాలని పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోసారి కింజరాపు అచ్చం నాయుడు గెలిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ముఖ్యంగా సంతబొమ్మాలి మండలంలో ఒక సామాజిక వర్గం వైఎస్ఆర్ పార్టీ ఆధిపత్యానికి నలిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించి విముక్తి కలిగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నౌపడ పంచాయతీ నుంచి మాజీ ఎంపిటిసి అగ్నికుల క్షత్రియ నాయకుడు బచ్చల హరిచంద్ర రావు తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాలి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ మాజీ ఎంపీపీ కర్రి విష్ణుమూర్తి పోలవరం సర్పంచ్ గురుబెల్లి బాలకృష్ణ టిడిపి నాయకులు దల్లి ప్రసాద్ రెడ్డి .రెయ్య ప్రీతీష్. సుగ్గు స్వరూప్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లు వేసిన పలు రాజకీయ పార్టీలకు చెందిన 11మంది అభ్యర్థులు

**విశాలాంధ్ర-నరసన్నపేట :** నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఈనెల 18వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల కార్యక్రమం నేటితో పూర్తయ్యింది. రానున్న మే నెల 13వ తేదీన జరిగే శాశనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 11మంది నామినేషన్లు వేశారు. వివరాల్లోకి వెళితే గురువారం నాటికి నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి నరసింహమూర్తి(హస్తం) నామినేషన్ వేశారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ తరపున గోకర్ల సింహాచలం(ఏనుగు) నామినేషన్ వేయగా, వైసిపి అభ్యర్థిగా ధర్మాన కృష్ణదాస్(ఫ్యాన్), వైసిపి అభ్యర్థిగా డా.ధర్మాన కృష్ణచైతన్య(ఫ్యాన్) నామినేషన్లు వేశారు. అంతేకాక తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బగ్గు రమణమూర్తి(సైకిల్), టిడిపి అభ్యర్థిగా బగ్గు సుగుణమ్మ(సైకిల్), నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాయ కామేశ్వరి(బకెట్), జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా చీపురు రవి(బ్యాటరీ టార్చ్), ఇండిపెండెంట్ అభ్యర్థులుగా, బోర వెంకట సత్యేంద్ర అభిషేక్, మైలపల్లి జగదీష్, సత్య ఎస్.వి.ఎస్.ఆర్.కె.తాడి నామినేషన్లు సమర్పించారు. ఈ నెల 26వ తేదీ నుండి నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఈనెల 29వ తేదీ అని, మే నెల 13వ తేదీన ఎన్నికలని, జూన్, 4వ తేదీన ఫలితాలు విడుదల అవుతాయని ఏ.ఓ, రామ్మోహన్‌రావు తెలిపారు.

## జీడి పంటకు మద్దతు ధర ప్రకటిస్తాం

**టీడీపీ పలాస అభ్యర్థి శిరీషా**



**విశాలాంధ్ర-పలాస :** ఉద్దాన ప్రాంతంలో సాగు చేస్తున్న జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల మధ్యలో జీడి, కొబ్బరి బోర్డును ఏర్పాటు చేస్తామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా హామీ ఇచ్చారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పెసరపాడు, అంతరకుడ్డ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారేంటి, సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కలిగించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో వంశధార నీరు పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు మంత్రి అప్పలరాజు అందించలేకపోయారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే శివారు భూములకు సకాలంలో సాగునీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎం.పి రామ్మోహనాయుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, గురిటి సూర్యనారాయణ, దువ్వాడ హేంబాబుచౌదరి, గాలి క్రిష్ణారావు, బడ్డ నాగరాజు, మాజీ కౌన్సిలర్ సంపతిరావు ధనుంజయ, సవర రాంబాబు, పైల చక్రధర్, అట్టాడ వాసు, బోసు బాబు, అంబటి క్రిష్ణమూర్తి, సంతోష్‌కుమార్ పండా, దువ్వాడ లక్ష్మీభారతిలు పాల్గొన్నారు.

## మేఘవరం, ఇజ్జువరం పంచాయతీలో టీడీపీ, వైసీపీ ప్రచారాలు

**విశాలాంధ్ర-సంతబొమ్మాలి :** ఈ మండలం మేఘవరం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్నలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే కింజరాపు కుటుంబ సభ్యులు కింజరాపు ఎర్రంనాయుడు, కింజరాపు అచ్చంనాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో, ఈ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని వారు. అన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూరాడ ధనరాజు పరపటి రాజశేఖరరెడ్డి, సూరాడ రాయుడు, సూరాడ భీమారావు, సూరాడ దాస్ రాజు, సవ్వాణ ప్రసాదరావు, వజ్జ ప్రభాకర్ రావు, ధూపాన కృష్ణారావతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

**ఇజ్జువరం పంచాయతీలో...** ఈ మండలం ఇజ్జువరం పంచాయతీలో వైయస్సార్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా పార్టీ గత ఐదు సంవత్సరాల కాలంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించారని ఎంపీపీ మెరుగు రాజేశ్వరి జడ్పిటిసి పాల వసంత రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు కోత సతీష్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు. వైకాప నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ పర్వం

**- ఆఖరి రోజు ఐదు నామినేషన్లు... - 18మంది అభ్యర్థులు 25 నామినేషన్లు**



**విశాలాంధ్ర-ఆమదాలవలస:** సార్వత్రిక ఎన్నికల సమరానికి సమయం దగ్గర పడుతుండడంతో నామినేషన్లు వే సేందుకు అభ్యర్థులు ఉత్సాహం చూపించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామి నేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ పర్వం ముగిసిన నాటికి వివిధ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రంగా పోటీ చేసేందుకు 18 మంది అభ్యర్థులు నామి నేషన్ దాఖలు చేశారు. 18 మంది అభ్యర్థులతో పాటు 25 నామ పత్రాలు దాఖ లయ్యాయి. గురువారం వైసీపీ అభ్యర్థిగా తమ్మినేని వాణిశ్రీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున సుజాత సనపల, స్వతంత్ర అభ్యర్థిగా ముద్దాడ రామ్ బుజ్జి, ఈ ఎల్వి రాజశేఖర్, నామినేషన్ వేయగా జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరఫున గురువు రేవతి నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం నవీన్ కి అందిం చారు. నామినేషన్ల గడువు గురువారంతో ముగియడంతో ఇప్పటివరకు ప్రధాన పార్టీలకు చెందిన వైయస్సార్సీపి అభ్యర్థులుగా తమ్మినేని సీతారాం, తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగు, తమ్మినేని వాణిశ్రీ లు నామినేషన్ వేశారు.టిడిపి అభ్యర్థులుగా కూన రవికుమార్, కృన ప్రమీల లు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సనపల అన్నాజీ రావు, సుజాత సనపల నామినేషన్ పత్రాలు అందించారు. జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ తరఫున కొంగు రేవతి, జై భారత్ నేషనల్ పార్టీ తరఫున బి గౌరీ శంకర్, భారత చైతన్య యువజ న పార్టీ తరఫున సేపేన శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థులుగా యల్ వి రాజ శేఖర్, గణపతి జగదీశ్వరరావు, సువ్వారి గాంధీ, సనపల సురేష్ కుమార్,సువ్వారి సువర్ణ, సువ్వారి సత్యనారాయణ, ముద్దాడ రాంబుజ్జిలు స్వతంత్ర అభ్య ర్థులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నవీన్ తెలిపారు.

## విభజన చట్టంలో ఉన్న ప్రతి హామీని నెరవేర్చటం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

**- టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి కిల్లి కృపారాణి**

**విశాలాంధ్ర-టెక్కలి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, విభజన చట్టంలో ఉన్న ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని డాక్టర్ కిల్లి కృపారాణి అన్నారు. గురువారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రాంతీయ పార్టీలకు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని ఆమె ఆక్షేపించారు. ఓటు అనే వజ్రాయుధాన్ని తెలివిగా వినియోగించుకుంటే అది మన పాలిట వరంగా పరిగణించి, మన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా, అన్ని సమస్యలు పరిష్కరిస్తుందని ఇండియా కూటమి అభ్యర్థి కిల్లి కృపారాణి అన్నారు. భారతదేశంలో భారతీయ జనతా పార్టీ వంటి మతోన్మాద పార్టీలు, దేశంలో అస్థిరతకు చోటిస్తూ పరిపాలన కొనసాగిస్తుండగా, ఇది చూసి భరించలేని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, భూమి కోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం, పోరాటాలు చేస్తుంటే, మరో పక్క దేశంలో పేదరికం నిర్మూలించాలి. దోపిడీ విధానాన్ని అంతమొందించి పరిమితులు లేని సామ్యవాదాన్ని స్థాపించాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతుంటే, విధి లేని పరిస్థితుల్లో ఈ రెండు పార్టీలు ఒకే తాటి పైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడడం జరిగిందని కిల్లి కృపారాణి పేర్కొన్నారు. దేశాన్ని మూడు దశాబ్దాల వెనక్కి తీసుకెళ్లిన ప్రస్తుత బిజెపి పాలన లోవ భూయిష్టంగా ఉందని విమర్శించారు. ఒకానొక సందర్భంలో మతం మనల్ని సమైక్యపరచడం కోసం ఉపయోగించాలి గాని, మతోన్మాద శక్తుల ఆగడాలు భరించడానికి కాదని, బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ తప్ప ఇంకే పార్టీ కూడా సమస్యల నుంచి గట్టెక్కించలేదని అన్నారు. విభజన చట్టంలోని హామీలు అమలు జరగనిదే రాష్ట్ర అభివృద్ధి శూన్యమని మేధావి వర్గాలు చెబుతున్న విషయాలను ఆమె విశదీకరించారు. 2 లక్షల కోట్ల అమ్మకాలు జరిపి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకున్నారని దుయ్యబట్టారు. మద్యం సేవించే వారు లివర్ సమస్యలతో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండడాన్ని ఆమె ఉదహరించారు. అమ్మ ఒడి అంటూ 84 లక్షల మందికి అమ్మబడి ఇస్తానని చెప్పి 42 లక్షల మందికి మాత్రమే ఇస్తున్నారని 15000 ఇస్తున్నానని చెప్పి 13000 ఇస్తున్నారని ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించారు. మే 13 నాటి సార్వత్రిక ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి ఇండియా కూటమి టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా కిల్లి కృపారాణి, ఎంపీ అభ్యర్థిగా పేరాడ పరమేశ్వరరావును గెలిపించాలని కోరారు. డిసిసి అధ్యక్షులు శ్రీకాకుళం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిజెపి మతాన్ని ప్రోత్సహిస్తూ పాలిస్తుందని కూటమి అభ్యర్థులను ఏపీలో గెలిపిస్తే అది బిజెపికే ఓటు వేసినట్లేనని అన్నారు. పోలవరం కు జాతీయ హెూదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తదితర విభజన చట్టంలో ఉన్న హామీలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 25 ఎంపీ స్థానాలు టిడిపి వైసీపీ లకు అప్పగిస్తే అవి బిజెపికి చెందుతాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీబీజే గుప్త, వామపక్ష నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ నాయకులు ఎం. యుగంధర్, సి ఐ టి యు నాయకులు నంబూరి షణ్ముఖరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకులకు ఫిర్యాదు చేయొచ్చు

**జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా పరిశీలకులను భారత ఎన్నికల కమిషన్ నియమించిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ చెప్పారు. ఎన్నికల్లో అభ్యర్థులు, పార్టీలు చేస్తున్న వ్యయానికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే పరిశీలకులకు నేరుగా కలసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినా ప్రజలు, రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా ఆయా ఫోన్ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

**పరిశీలకుల నంబర్లు...** శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శేఖర్ విద్యార్థికి చెందిన 9032923131 నంబర్‌కు పార్లమెంటు పరిధిలోని ఫిర్యాదులు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. అలాగే శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సైతం కంట్రోల్ రూమ్ ద్వారా పరిష్కారం దొరకని ఫిర్యాదులు ఉంటే నేరుగా ఆయనకే ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చు విషయంలో ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే ఐఆర్ఎస్ అధికారి కేకే. శరవణ కుమార్ కి చెందిన 8121646161 నెంబర్ ను సంప్రదించవచ్చు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు సందీప్ కుమార్ ఐఏఎస్ వారికి 9032423131 నంబర్ ద్వారా ఫిర్యాదులు తెలియజేయవచ్చు. ఇవే నియోజకవర్గాల్లో ఎన్నికల వ్యయానికి సంబంధించిన ఫిర్యాదులు ఉంటే ఐఆర్ఎస్ అధికారి నవీన్ కుమార్ సోనీ వారికి 9030096161 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఎచ్చెర్ల నియోజకవర్గానికి మాత్రమే సంబంధించి సాధారణ ఎన్నికల ఫిర్యాదుల కొరకు తలత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్ల ఐఏఎస్ అధికారికి 9030983131 నెంబర్ కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదులు తెలియజేయవచ్చు. ఇంకా శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల, నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల ఎన్నికల ఖర్చుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఐఆర్ఎస్ అధికారి నవీన్ కుమార్ సోనీ వారికి 9030096161 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

## ప్రత్యేక హెూదా తీసుకురావటమే ఇండియా కూటమి ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మంత్రి నరసింహమూర్తి**

**విశాలాంధ్ర-నరసన్నపేట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకురావటమే లక్ష్యంగా ఇండియా కూటమి పని చేస్తుందని ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మంత్రి నరసింహమూర్తి అన్నారు. గురువారం మండలంలో రావులవలస, గుండివిల్లిపేట(శ్రీరాంపురం), కోమర్తి, ఉర్లాం, నడగాం గ్రామాల్లో నరసింహమూర్తి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి, అధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కె.శ్రీనివాసరావు, నరసన్నపేట మండల సి.పి.ఐ సభ్యులు, అరవింద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో నెం-5(ఎన్ఎస్పీటి) ఓటర్లతో మాట్లాడుతున్న నరసింహమూర్తి

## చిత్రవిచిత్రంగా పాతపట్నం టీడీపీ రాజకీయాలు

**నిన్న కాదనుకున్నవారే నేడు కావలసిన వారైనారు**
**కలమటను కలిసిన టీడీపీ అభ్యర్థి ఎంజీఆర్**

**విశాలాంధ్ర-కొత్తూరు :** పాతపట్నంలో తెలుగుదేశంపార్టీ రాజకీయాలు చిత్ర విచిత్రంగా ఉన్నాయి నిన్నగాక మొన్న కలవడానికి ఇష్టపడనివారు ఆత్మీయతతో కౌగలించుకున్నారు. అసలు రాజకీయ క్రీడల్లో ఎప్పుడు ఎవరిది పైచెయ్యి అవుతుందో చెప్పలేం. ఇప్పుడు పాతపట్నం టీడీపీలో తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు అలానే ఉన్నాయి. టికెట్ వచ్చేకా మర్యాదపూర్వకంగా కలుద్దామని వెళ్లిన ఎంజీఆర్ మొహం చూడ్డానికి ఆరోజు మాజీ ఎంఎల్ఏ కలమట వెంకటరమణ ఇష్టపడలేదు. అనంతరం చకచకా చోటుచేసుకున్న పరిణామాలు కలమట రాజకీయాలు సరి అనుకున్న సమయంలో స్వంత పార్టీలో కొందరు నేతలపై విమర్శలు చేసి ఇండిపెండెంట్‌గా పోటీచేస్తానని కలమట ప్రకటించి ఒకవిధంగా పార్టీని కలవరపరిచారు. ఈనేపథ్యంలో 23వ తేదిన జిల్లా పర్యటనకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రాబునాయుడు పాతపట్నం పార్టీలో ఏర్పడిన సమస్యను పరిష్కరించే దిశలో కలమటకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ అనూహ్య పరిణామంతో రాజకీయంగా సరి అనుకున్న మాజీ ఎమ్మెల్యే కలమట భవిష్యత్ మళ్ళీ చిగురించిందని చెప్పాలి. స్వంత నియోజకవర్గంలో టిడిపిని ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలి. ప్రస్తుతం టీడీపీలో అంతర్గతంగా రెండు వర్గాలున్నాయి. అది ఎవరు కాదన్నా వాస్తవ పరిస్థితి. ఇక ఇటు వైసిపి నుండి టీడీపీకి కొత్తూరు, హిరమండలం మండలాల నుండి కొందరు ముఖ్య నేతలు ఇటీవల వచ్చారు. వారిని కలుపుకొని పోవాలి. ఇదంతా టీడీపీ పార్లమెంట్ పార్టీ నూతన అధ్యక్షులు కలమటపై ఉంది. మరి తన కర్తవ్యాన్ని ఎంత వరకు ఆయన నెరవేరుస్తారో వేచి చూడాలి.

## ఆటోను ఢీకొన్న వ్యాన్

**ఆటో డ్రైవర్ మృతి**

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల :** మండలంలోని చిలకపాలెం సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మధ్య అచ్చప్పుడు 48 తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. పొందూరు మండలం లోలుగు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అచ్చెప్పుడు ప్రతిరోజు శ్రీకాకుళం నుంచి కూరగాయలు తీసుకొని రణస్థలం చేరవేస్తుంటారు. అదే పనిలో గురువారం శ్రీకాకుళం నుంచి కూరగాయలు తీసుకుని వెళుతుండగా జాతీయ రహదారిపై చిలకపాలెం వద్ద వెనకనుంచి వ్యాను ఢీకొనడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది అచ్చెప్పుడు తీవ్రంగా గాయపడ్డాడు చికిత్స నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్వహించారు ఎస్ఐ చిరంజీవి ఘటన స్థలన చేరుకుని పోస్టార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మరణించడంతో లోలుగులో విషాదఛాయలు అలముకున్నాయి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## మత్స్యకార అభ్యర్థులకే మద్దతు

**విశాలాంధ్ర-పలాస/వజ్రపుకొత్తూరు :** రాష్ట్రం లో మే 13న జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా మత్స్యకార అభ్యర్థులనే గెలిపించాలని భిలాయి మత్స్యకార సామాజిక సంస్థ (ఎస్‌టీ సాధన సమితి) నాయకులు పిలుపు నిచ్చారు. భిలాయిలోవారు మాట్లాడుతూ మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు పలాస నియోజకవర్గం నుంచి డాక్టర్ సీదిరి అప్పలరాజు, టెక్కలి నుంచి బైపల్లి పరమేశ్వర రావు,విశాఖపట్నం దక్షిణ నుంచి వాసుపల్లి గణేష్ కుమార్, కాకినాడ నుంచి వనమాడి కొండ బాబు, ముమ్మిడివరం నుంచి సతీష్ కుమార్, నరసాపురం నుంచి బొమ్మిడి గణేష్, మచిలీపట్నం నుంచి కొల్లు రవీంద్ర మరియు కుప్పం నుంచి భరత్ లు ఎన్నికల బరిలో ఉన్నారని వీరు ఏ పార్టీకి చెందినప్పటికీ తమ సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి వీరి గెలుపు కోసం కృషి చేయాలని, భారీ మెజారిటీతో గెలిపించాలని భిలాయి మత్స్యకార సామాజిక సంస్థ భిలాయి సెక్టర్ -1లో గురువారం జరిగిన సమావేశంలో తీర్మానించారు. భిలాయిలో ఉన్న వజ్రపుకొత్తూరు, పలాస, మందస, సోంపేట, ఇచ్ఛాపురం, టెక్కలి, సంతబొమ్మాళి, నరసన్నపేట, కళింగ పట్నం,గార తదితర మండలాలకు చెందిన ఆంధ్రా ఓటర్లను ఇంటింటికీ సంప్రదించి తమ తమ స్వగ్రామానికి వెళ్లి మత్స్యకార అభ్యర్థులకే ఓటు వేసేందుకు ప్రేరేపించాలని సాధన సమితి నాయకులు నిశ్చయించారు. అంతే కాకుండా సాధన సమితి ప్రతినిధి బృందం ఈనెల 30తేదీ నుంచి ఆంధ్రాలో విస్తృత స్థాయిలో పర్యటించి ఆయా నియోజకవర్గాల్లో మత్స్యకార అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మత్స్యకార నాయకులు కృత సంకల్పించారు. భిలాయి మత్స్యకార సామాజిక సంస్థ అధ్యక్షుడు బర్రి జోగారావు అధ్యక్షత లో జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి యెరిపల్లి భాస్కరరావు, కోశాధికారి కంబాల పాపారావు, సమన్వయ కర్త మొరిపల్లి బాబూరావు, సీనియర్ ఉపాధ్యాక్షుడు టి రాజేందర్, కర్రి ఉమా శంకర్ రావు, వడ్డీ అప్పారావు ప్రభృతులు మత్స్యకార అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## స్కూళ్లు, ఇంటర్ కాలేజీలు వేసవి సెలవులు అమలుచేయాల్సిందే

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** రాష్ట్రంలోని అన్ని జిల్లాలతోపాటు శ్రీకాకుళం జిల్లాలోని అన్ని యాజమాన్యాల స్కూళ్లు,ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు మేరకు వేసవి సెలవులు పక్కాగా అమలు చేయడంలో జిల్లాల ఉన్నతాధికారులు శత శాతం చర్యలు చేపట్టాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు వ్రాయనున్న వారికి అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు వ్రాసి రెండో సంవత్సరంలో అడుగిడుతున్న వివిధ కళాశాలల్లో యథేచ్ఛగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు అశేష సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు,ఇది నూటికి నూరుపాళ్లు బాలల హక్కుల ఉల్లంఘనలు క్రిందకు వస్తాయని అన్నారు. అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు,ఆర్ఐఒలు ఇటువంటి స్కూళ్లు,కళాశాలలను గుర్తించేందుకు పర్యవేక్షణా బృందాలు ఏర్పాటు చేయాలని సూచించినట్టు తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు పాటించని కళాశాలల గుర్తింపు రద్దుకు సిఫారసులు,అవసరమనుకుంటే వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదుకు కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు నేతృత్వంలో యావత్ కమిషన్ సర్వం సన్నద్ధంగా ఉందని అన్నారు,ఇటువంటి స్కూళ్లు, కాలేజీలుపై ఫిర్యాదులను (ఏపీఎస్‌సీపీసీఆర్2018ఎట్‌జీమెయిల్.కాం) కు అందిస్తే చర్యలకు కమిషన్ సిద్ధంగా ఉన్నట్టు సీతారాం తెలిపారు.

## జేఈఈలో కవిటి విద్యార్థి సత్తా

**విశాలాంధ్ర-కవిటి :** మండలం పరిధి బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన మార్పు సాయి శృతి గురువారం ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 97.63 శాతంతో సత్తా సాటింది. తండ్రి మార్పు వెంకటేష్ వ్యవసాయపైన ఆధారం, తల్లి బింధుమాదవి ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు విద్యార్థిని సాయి శృతి అభినందించారు.

## ఎన్‌డిఎతోనే అభివృద్ధి : ఎన్‌ఈఆర్

**- నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన మహిళలు**
**- జనసంద్రంగా మారిన రణస్థలం**

**విశాలాంధ్ర-రణస్థలం :** సార్వత్రిక ఎన్నికల్లో భాంగా ఎచ్చెర్ల నియోజకవర్గం సంబందించి రణస్థలం తాహశీల్దార్ కార్యలయంలో గురువారం ఎన్‌డిఎ బిజెపి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) భారీ జనం,మహిళలుతో ర్యాలీగా వెళ్లి హట్టాసంగా నామినేషన్ ధఖలు చేశారు. ఉమ్మడి పార్టీలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యపడుతుందని (ఎన్‌డిఎ) ఎచ్చెర్ల అసెంబ్లీ బిజెపి అభ్యార్థి నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) తెలిపారు. అనంతరం విజయనగరం ఎంపీ టీడిపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గ బిజేపి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) మాట్లాడుతూ అవకాశం ఇవ్వండి. నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పని పనిచేస్తామని ఓటర్లను కోరారు. ఈ ప్రాంతంలో రైతులకు సాగునీరు, తాగునీరుతో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, యువతకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. అధికారం చెపట్టిన వెంటనే ప్రతి మహిళకు నెలకు రూ॥ 1500,ఉచిత బస్ ప్రయాణం,ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు,స్కూల్‌కు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ॥ 15000,ప్రతి రైతుకు ఏటా రూ॥ 20000,యువతకు 20 లక్షలు ఉపాది అవకాశాలు, రూ॥ 3000 నిరుద్యోగ బృతి కల్పిస్తామని ఓటర్లకు వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటర్లందరూ కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్లు మెజారిటీతో గెలిపించాలని ఎన్ఈఆర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అలాగే విజయనగరం పార్లమెంట్‌కు కలిశెట్టి అప్పలనాయుడుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉమ్మడిపార్టీ నాయకులు లంక ప్రభాకరరావు, పిసిని జగన్నాథం నాయుడు, దుమ్ము అశోక్, పిన్నింటి భానోజీనాయుడు, డిజిఎం ఆనందరావు, అప్పడుదొర, కె లక్ష్మణరావు, రౌతు శ్రీను, దెయ్యం శ్రీనివాసరావు, కలిశెట్టి సూర్యనారాయణ, ఇజ్జాడ శ్రీనివాసరావు, రుప్ప రమేష్‌నాయుడు,బెందు మల్లేష్,ధర్మవరపు శంకరరావు, సోపేటి రామారావు, సురేష్, పోలీసు, విశ్వక్సేన్, జొన్నాడ భాస్కరరావు, సూరిబాబు, కార్యక్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చన్న సమక్షంలో టీడీపీలో చేరిన వైకాపా నాయకుడు ముద్దప రమణ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి ముద్దు రమణమూర్తి గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే, ప్రస్తుత టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చం నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు చేరిన ముద్దపు రమణ కు అచ్చం నాయుడు తెలుగుదేశం పార్టీ కండువా అనేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాదరావు, మాజీ సర్పంచ్ పొన్నన కామేశ్వరరావు ఉన్నారు.



# అట్టహాసంగా గొండు శంకర్ నామినేషన్

- నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన కూటమి శ్రేణులు
- కిక్కిరిసిన కూడళ్ళు... ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు
- జోడు గుర్రాల మాదిరి అభివృద్ధిని పరుగుల పెట్టిస్తాం.
- యువనేతలు రామ్మోహన్‌నాయుడు, గొండు శంకర్ హామీ

విశాలాంధ్ర-అరసవల్లి : శ్రీకాకుళం రాజకీయ చరిత్రలో గతంలో లేనివిధంగా, చరిత్రలో నిలిచిపోయే స్థాయి మెజారిటితో గొండు శంకర్‌ను గెలిపించాలని కూటమి ఎంపి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు, ప్రధాని మోడి, జనసేనాని పవన్ కళ్యాణ్ శ్రీకాకుళంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టమని కోరారు. కదం తొక్కిన కూటమి శ్రేణులను చూస్తే జగన్ సిద్దం అంటే యుద్ధానికి రడీ అన్నట్లు ఉందని పేర్కొన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ నామినేషన్ పర్వం గురువారం స్థానిక ఏడు రోడ్ల కూడలి నుంచి భారీ బల ప్రదర్శనతో ప్రారంభమైంది. యువ నేత, తమ అభిమాన నాయకుడు శంకర్ నామినేషన్ దాఖలు చేస్తుండడంతో నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది కూటమి శ్రేణులు ఆయనకు మద్దతు పలికారు. నగరంలో డివిజన్ల వారీగా పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో పలు కూడళ్ళు కిక్కిరిసిపోయాయి. ఏడురోడ్ల కూడలి వద్ద అన్ని దారులు శ్రేణులతో నిండిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఏడు రోడ్ల జంక్షన్‌వద్ద మాట్లాడుతూ శ్రేణులను ఉత్తేజపరిచారు. జగన్మోహనరెడ్డి కాలం చెల్లిపోయిందని, కోడికత్తి, గులకరాయి డ్రామాలతో పాటు అక్కచెల్లమ్మలు, అన్నా తమ్ముళ్ళు, చేయి ఊపుడు తదితర తెరపడిందని ఎద్దేవా చేసారు. ఆ శంకర్ ఎంత శక్తివంతుడో మే 13న జరిగే ఎన్నికల్లో తెలుస్తుందన్నారు. అతని వెనుక తనతోపాటు చంద్రబాబు, ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్ ఉన్నారని, అంతకు మించి నియోజకవర్గ కూటమి శ్రేణులు, ప్రజలు ఉన్నారని గుర్తుపెట్టుకోమని సూచించారు. ఏఒక్కరూ ఓటును వృధా చేయద్దని, శ్రీకాకుళం అభివృద్ధికోసం గొండు శంకర్, తనకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు అయిదేళ్ళు అయినా అధికారంలో ఉన్న మంత్రి ధర్మాన పూర్తి చేయలేక చేతులెత్తేసారని విమర్శించారు. యువ నాయకులుగాతాము హామీ ఇస్తున్నామని, ఆ రోడ్డును అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అద్దంలా అభివృద్ధి చేస్తామని హామీ నిచ్చారు. మత్యకారులకు జెట్టి కట్టించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా నగరంలో చాలా మంది కుటుంబాల సొంత ఇళ్ళు లేక అవస్థలు పడుతున్నారని, వారందరికి ఉచితంగా ఇళ్ళు కట్టించి చంద్రబాబు చేతుల మీదుగా అందజేస్తామని చెప్పారు. నగరంలో పారిశుధ్యం, తాగునీరు, పార్కుల పరిస్థితి దయనీయంగా ఉందని, వాటిని చక్కదిద్దేందుకు యువకులుగా తాము కష్టపడి వనిచేస్తామని, జోడు గుర్రాల మాదిరి పరుగులు తీసి సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. నాడు ఎర్రన్నాయుడు, గుండ అప్పలసూర్యనారాయణ, గుండ లక్ష్మీదేవిలను ఆశీర్వదించారని, గెలిపించి గుండెల్లో పెట్టుకున్నారని, నేడు తనను, గొండు శంకర్ను కూడా అదే తరహాలో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం జెండాను, అజెండాను నమ్ముకుని అయిదేళ్ల ఎన్నో

కష్టాలను ఓర్చుకున్నామని చెప్పారు. శంకర్ నామినేషన్కు తరలివచ్చిన వారిని చూస్తే విజయోత్సవ సభను తలపిస్తుందని, దీనికి తలదన్నే రీతిలో ఎన్నికల తరువాత విజయోత్సవ సభను జరుపుకుందామని అన్నారు ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ మాట్లాడుతూ, ఒక్క చాన్స్ అంటూ వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు సరికదా అరాచక ఆంధ్రప్రదేశ్ మార్చారన్నారని విమర్శించారు. ఏ వర్గమూ సంతోషంగా లేదని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దళితులు, తిరగబడిన వర్గాలపై దాడులు చేస్తున్న వైకాపా గూండాల అరాచకాలకు ముగింపు పలకాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జగన్మోహనరెడ్డి డ్రామాలు, నాటకాలకు తెరదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నాసిరకం మద్యంతో తన ఖజానా నింపుకుంటూ, అమాయక ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ హామీని తుంగలోకి తొక్కి ఒక్క ఉద్యోగాన్ని ఇవ్వలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పథకాలు అమలు చేస్తూ ప్రధాని మోడీని పక్కన పెట్టి తన ఫోటోలతో జగన్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. హత్యలు చేయించడం, భూకబ్జాలు, అసత్య ప్రచారాలలో జగన్, మంత్రులు, సలహాదారులు ఆరితేరిపోయారని ఆరోపించారు. సొంత తల్లి, చెల్లికి ద్రోహం చేసిన జగన్ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయగలడా అని ప్రశ్నించారు. అన్నాకేంటీన్లను మూసి పేదవాడి పొట్టగొట్టిన పాపానికి ఎన్నికల్లో మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. మహిళా శక్తిని మహాశక్తిగా, యువతను ఉపాధి బాట పట్టించేలా చేసే దార్శనికుడు చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని కోరారు. ఎంపిగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి కూటమికి కానుకగా అందివ్వాలని కోరారు. అనంతరం గార, శ్రీకాకుళంరూరల్ మండలాలు, నగర పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి తరలివచ్చిన మహిళలు, యువత, విద్యార్థులు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా పొట్టి శ్రీరాములు కూడలి మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివెళ్ళారు. ఎంపి రామ్మోహన్ నాయుడుతో కలసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రంగయ్యకు తన నామినేషన్ పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దానేటి శ్రీధర్, కోరాడ సర్వేశ్వరరావు, బిజెపి నాయకులు పైడి వేణుగోపాల్, చల్లా వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల ఇన్ఛార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## మైత్రికోలనిలో వైసీపీ ప్రచారం...

విశాలాంధ్ర-హిరమండలం : పాతపట్నం నియోజకవర్గం లో వైసీపీ గెలవాలని పాతపట్నం అసెంబ్లీ అభ్యర్థి రెడ్డి శాంతి రెండో కుమారుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ గురువారం సాయింత్రం వైసీపీ కార్యకర్తల తో కలసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటిఇంటికి వెళ్లి అమ్మ రెడ్డి శాంతి తోనే నియోజకవర్గం అభివృద్ధి పదం లో నడుస్తుందని నియోజకవర్గం ను అన్ని విధాలా సంక్షేమ ము అభివృద్ధి రాజకీయాలు కు అతీతంగా సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అందజేశారని ఇంకా అభివృద్ధి చెందాలంటే శ్రీకాకుళం వైసీపీ ఎంపీ అభ్యర్థి గా పేరాడ తిలక్ ను, పాతపట్నం అసెంబ్లీ అభ్యర్థి గా అమ్మ రెడ్డి శాంతి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వేడుకొన్నారు. ఈయన వెంట హిర మండలం వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాపస్ట్ కేజీబీవీ స్టూడెంట్ కి సన్మానం

విశాలాంధ్ర-హిరమండలం: జిల్లా లో హిరమండలం కస్తూరి బా బాలికల విద్యార్థి ని పదివతరగతి లో 583 మార్కులు సాధించిన వంజరాపు శ్రావ్యను, తల్లి దమయంతి ను గురువారం జిల్లా సమగ్ర శిక్ష పథకం అధికారి ఆర్ జయప్రకాశ్ శాలువా తో సన్మానించారు, అనంతరం ఆయన మాట్లాడు తూ జిల్లా లోని కేజీబీవీ పాఠశాల ల్లో కల్లా హిర మండలం హిరమండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థిని శ్రావ్య పస్ట్ ర్యాంక్ సాధించిఆదర్శం గా నిలిచిందని అన్నారు ఈ సన్మానకార్యక్రమం లో ఎం ఈ ఓ కే రాంబాబు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ వేణి, ఎ ఎం ఓ జి లక్ష్మి నారాయణ, జి సి డి ఎస్ నీరజ,, కేజీబీవీ ఉపాధ్యాయునిలు తదితరులు ఉన్నారు.

## మత్స్యకార అభ్యర్థులకే మన ఓటు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మే 13వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా మత్స్యకార అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని బిలాయి మత్స్యకార సామాజిక సంస్థ పిలుపునిచ్చాంది. ఇటీవల బిలాయి సెక్షన్ -1లో జరిగిన సమావేశంలో తీర్మానించింది. రాష్ట్రంలో పోటీ చేస్తున్న మత్స్యకారుల అభ్యర్థులు గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందుకు ఈ నెల 30వ తేదీన ఆంధ్రాలో విస్తృత స్థాయి పర్యటించి ఆయా నియోజకవర్గాల్లో మత్స్యకార అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బి.జోగారావు, కె.పాపారావు, టి.రాజేంద్రర్ ఎం.భాస్కరరావు, ఎం.బాబూరావు, ఉమాశంకర్, వి.అప్పారావులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-మందస : మందస మండలంలో కొండలోగాం పంచాయతీ రామరాయి గ్రామ ఉపసర్పంచ్ సవర తేజేశ్వరరావు, అపర్ణ, కుంటుకోట పంచాయతీ కమలాపురం గ్రామానికి చెందిన కొండియా ఈశ్వరరావు, కొండయ్య తేజేశ్వరరావు ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీషా ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో సవర లకీయా, మోహనరావు, బాలక్రిష్ణ, భాస్కరరావు, పల్గుణ, రామయ్య, జగ్గారావు, త్రినాద్, భావన దుర్యోదన, రట్టి లింగరాజు, దాసరి తాతారావు, వయలపల్లి మధవరావులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి ఎంజీఆర్ ఇంటింటా ప్రచారం..

### ఆదరించిన ప్రజలు



విశాలాంధ్ర-కొత్తూరు.. పాతపట్నం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందా రావు గురువారం కొత్తూరు మండలంలో శోభనాపురం ఆకులతంపర ఆకుల తంపర క్లాలనీ, గురండి, దాశరథి పురం, కాశిపురం. వెంకటాపురం గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు టీడీపీ ఆరు గ్యారెంటీ పదకాలు వివరిస్తూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు పై ప్రజలకు వివరించారు ఒక్క అవకాశం ఇవ్వండి నియోజిక వర్గాన్ని అభివృద్ధి కి పాటు పడతాను అని అన్నారు వలస పాలన కు స్వస్తి పాలకాలి అని ఎంజీఆర్ అన్నారు వెంకటాపురం గ్రామం లో వైసిపి పార్టీ నుండి పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారిని ఎంజీఆర్ పార్టీ కండూవాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు ఈ ప్రచారం లో టిడిపి నాయకులు వై.దాస్ నాయుడు, వి సుధాకర్, నాగళ్ళ అప్పన్న. ఏ .మాధవ్ రావు, జి.కమలాకర్ డి.శ్రీను. ఏ.దశరథ , యెన్. వీర భద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పట్ల అవగాహన కలిగి ఉండాలి

### డిపిఎం డా.లింగరాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మలేరియా పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం అర్బన్ డిపిఎం డా.పి.లింగరాజు సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఎం డా.లింగరాజు మాట్లాడుతూ దోమ కాటు లేనిదే మలేరియారాదని, చలి, వణుకు, విపరీతమైన జ్వరం ఉంటాయని అన్నారు. మలేరియా లక్షణాలు ఉన్నవాళ్లు నెలల తరబడి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ, ఉంటారన్నారు. తక్షణమే వైద్యపరీక్షలు చేయించుకుంటే కొంత వరకైనా మలేరియా నుండి దూరంగా ఉండవచ్చన్నారు. జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సకాలంలో పరీక్షలు నిర్వహించుకుని మందులు వాడాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఆషా, ఆరోగ్య కార్యకర్తలు వ్యాధిని, నిర్ధారించేందుకు ఇప్పటికే రాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లును సరఫరాచేసామని తెలిపారు. దోమ తెరలు వాడాలని, ఇళ్లలో క్రిమి సంహారిక మందు పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే దోమల నివారణకు తీసుకోవల్సిన జాగ్రతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు, రొటెరియన్ మంత్రి వెంకటస్వామి మలేరియా రహిత శ్రీకాకుళంగా మనమందరం సామజిక స్పృహతో, భాద్యతతో సమాజాన్ని చేతన్య పరచి మలేరియా నిర్ధారణ ఉచిత చికిత్సకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పి.వి సత్యన్నారాయణ, ఎల్ శ్రీకాంత్ జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, మలేరియా కన్సల్టెంట్ శ్రీకాంత్, అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ లక్ష్మి, నరసింహం, మురళీ, సాయి, ఎఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశమివ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

### మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : మరోమారు తనకు ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వైసీపీ పలాస నియోజకవర్గం అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 14, 16, 4 వార్డుల్లో ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అప్పలరాజుకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ మహిళలు హారతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కె.టి రోడ్డు విస్తరణ ఎంతో కాలంగా ప్రజలు ఎదురు చూశారని, నేడు కె.టి రోడ్డు విస్తరణ పనులు అందరి సహకారంతో 80 అడుగుల రోడ్డు గా చేసుకోవడంతో ఎంతో మంది కొత్త వ్యాపారులు, పెద్ద ప్రముఖ వ్యాపార సంస్థలు పట్టణానికి రావడంతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలిగాయని, ఇప్పటికే ఇటువంటి అభివృద్ధి పనులు ఎన్నో చేయడం జరిగింది. కొన్ని పనులు మిగిలి ఉన్నాయని, మరోమారు తనకు అవకాశమిస్తే అసంపూర్తిగా మిగిలిన అన్ని అభివృద్ధి పనులు చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సురేష్‌బాబు, బొర బుజ్జి, హనుమంతు వెంకటరావు, కౌన్సిలర్లు బెల్లాల శ్రీను, వైసీపీ నాయకులు బల్లయ్య, రోణంకి శాంతికుమారి, దున్న సత్యం, పి.అజయ్, బోసెల రాము, బమ్మిడి సంతోష్, సనపల సింహాచలం, యుగంధర్, డబ్బీరు భవానీలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

### - అవగాహన కార్యక్రమంలో వక్తలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ప్రజాస్వామ్యయుతమైన భారత్ లో ఓటు హక్కు అనేది ఒక చక్కని అవకాశమని, దాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని డా. బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజిని అభిప్రాయపడ్డారు. 'ఓటు విద్య- ఎన్నికల వ్యవస్థలో భాగస్వామ్యం' అనే అంశంపై కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సిబిసి), వర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం సంయుక్తంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ ఆచార్య కె.ఆర్. రజిని మాట్లాడుతూ ఓటు వేసే అవకాశం వచ్చినవారంతా ఎన్నికల వ్యవస్థలో బాధ్యతాయుతంగా పాల్గొనాలన్నారు. మేధావులు, విద్యావంతులు, విద్యాధికులు దేశంలో ఓటింగ్ శాతం పెరిగేందుకు ముందుకు రావాలన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) మరియు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ఆంధ్ర ప్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ భారత్ లోనే జరుగుతున్నదని ...అందులో పాల్గొనే అవకాశాన్ని జారవిడుచుకోవద్దని సూచించారు. 18-29 వయసు మధ్యలో 30 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని వారంతా జాగురుతతో వ్యవహరించి ఓటింగ్ లో పాల్గొనాలని కోరారు. యువత నిరాశ వీడి భారత్ భవిష్యత్ కోసం ఓటు వినియోగానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బగాది తారక ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటింగ్ శాతం భారీగా పెంచేందుకు భారత ఎన్నికల సంఘం వలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత, జర్నలిజం విభాగం అధ్యాపకులు డా. ఆర్.తిరుపతిరావు, డా. జి.లీలావరప్రసాద్ లు ఈ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమానికి ముందు ' ఓటు హక్కు సద్వినియోగం'పై వర్సిటీలో ర్యాలీ నిర్వహించారు. ఓటు విద్య- ఎన్నికల వ్యవస్థలో భాగస్వామ్యంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు కళాశాలల వారిగా బహుమతులు అందజేశారు. ఓటు దాని అవశ్యకతపై ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా, ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తూ, జిల్లాలోని పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామానికి చెందిన శ్రీ చక్రపాణి కళా బృందానికి చెందిన సభ్యులు ప్రదర్శించిన జానపద గేయాలు, నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి.

## టిడిపి ప్రచారానికి పల్లెల్లో బ్రహ్మరథం

విశాలాంధ్ర-పొందూరు: ఆమదాలవలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కూన రవికుమార్ గెలుపుకోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు ఆధ్వర్యంలో మండలంలోని రాపాక, ఇల్లయ్య గారి పేట, వావిల్లి పల్లి పేట గ్రామాల్లోజరిగే ఇంటింత ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభ్యర్థి కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల, రవికుమార్ సోదరుడు కూన సత్యనారాయణలకు ప్రజలు ఆత్మీయ పలకరింపులతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను విపులంగా ప్రచారం చేశారు. వాడ వాడలా ఎన్నికల ప్రచారాలకు వచ్చిన నేతలను అభినందిస్తూ నుదుట తిలకం దిద్దారు. మంగళ హారతులతో స్వాగతం పలికిటిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యేగా కూన రవికుమార్ కు, పార్లమెంటరీ సభ్యుడుగా కింజరాపు రాంమ్మోహన నాయుడుకు, సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపిస్తామని ప్రజలు స్పష్టమైన హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతాల వలస నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్ మోహన్ రావు, టిడిపి జిల్లా నేతలు చింతాడ వాసుదేవరావు, సిపాన శ్రీ రంగనాయకులు, మండల కార్యదర్శివండన మురళీకృష్ణ, పొందూరు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి,ఎంపీటీసీ బాడాన హారిక, బిజెపి సీనియర్ నేతలు సూరప్ప నాయుడు, బలివాడ సత్యనారాయణ,పేరూరు శ్రీనివాసరావు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బడాన శేషగిరి నాయుడు,అన్నేపు రాము తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా తమ్మినేని ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-పొందూరు: ఆమదాల వలస నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తమ్మినేని సీతారాం గెలిపే ధ్యేయంగా మండలం కృష్ణాపురం లో గురువారం భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ్మినేని సీతారాంకు ఘనంగాను స్వాగతం పలికారు. రెట్టింపు ఉత్సాహంతో హుషారుగాతమ్మినేని అడుగుల వేస్తూప్రచారాన్ని హోరెత్తించారు.జగన్ సర్కార్ ఎంతో మంచి ఉద్దేశంతో తాడిత పీడిత ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను విపులంగా వివరించారు. జగనన్నను ఆశీర్వదించి తనను అసెంబ్లీకి పంపిస్తే గ్రామ అభివృద్ధికి రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని ఆమె నిచ్చారు. తమ్మినేని అడుగులు సవ్వడిలో హుషారుగా ఎన్నికల ప్రచారం సాగింది. పథకాలన్నీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలి తమ విజయానికి సోపాడాలని, మీ అందరి అండ, మీ ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరారు. పేదల రాజ్యం కోసం మీ కృషి ఫలించాలని తద్వారా నిరుపేదల్ని రాజ్యంగా నిలిపేందుకు జగన్ సిద్దంగా ఉన్నారన్నారు. తమ్మినేనికి ఇంటింటామంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, జడ్పిటిసి సభ్యులు లోలుగు కాంతారావు,పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుడ్ల మోహనరావు,రాష్ట్ర వైసీపీ వానిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతాప్ కుమార్, కృష్ణాపురం మాజీ సర్పంచ్ ప్రతినిధి గార వెంకటరమణ, బొడ్డేపల్లి జనార్దన్ రావు, సర్పంచులు తదితర్లు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించండి

### డాక్టర్ సునీల్ కుమార్

విశాలాంధ్ర-పలాస: ఎండలు రోజురోజుకు అధికమవుతున్నాయని వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ సునీల్ కుమార్ సూచించారు. గురువారం మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉపాధి హామీ కార్మికులకు, ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఎండ తీవ్రతలు ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు ఉంటున్నాయని అవసరం ఉంటే గాని బయటికి వెళ్ళరాదు అని తెలిపారు. బయటికి వెళ్లేటప్పుడు టోపీ, గొడుగు వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించి వెళ్లాలని అన్నారు.డి హైడ్రేషన్ గురికాకుండా మజ్జిగ చల్లని నీరు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు లాంటివి ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు.శీతల పానీయాలు, మంచు ముక్కలు తీసుకోరాదని, వడదెబ్బ వలన మరణాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించే పోస్టర్స్ విడుదల చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్ మౌనిక, సిహెచ్ఓ శ్యామలాదేవి పిహెచ్ఎన్ సత్యవతి, సూపర్వైజర్ రుషికేశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ బోసెల గోపాల్ ఈశ్వరమ్మ, రాణి ప్రభ, సరస్వతి,పద్మావతి ,ప్రభావతి, మేరీ, పార్వతి, కమల, భరద్వాజ్, తేజేశ్వరి, భారతి, పావని, నిహారిక, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పలాస నియోజవర్గం బరిలో 14 మంది పోటీ!

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గంలో మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలకు చెందిన 14 మంది అభ్యర్థులు 25 నామినేషన్ సెట్లను అందజేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పలాస ఆర్డిఓ భరత్ నాయక్ తెలిపారు. గురువారం నామినేషన్ల చివరి పర్వం కాగా ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీష నాలుగు సెట్లు, మాజీ ఎమ్మెల్యే గౌడ్ శివాజీ ఒక సెట్, కాంగ్రెస్ అభ్యర్థి మద్య త్రినాథ్ బాబు, మద్య శ్రీదేవి లు రెండు సెట్ లు, వైసీపీ అభ్యర్థులు డాక్టర్ శ్రీధర్ అప్పలరాజు మూడు సెట్ లు, సీదిరి శ్రీదేవి ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ పార్టీ తరపున పోతనపల్లి కామేశ్వరరావు మూడు సెట్లు నామినేషన్ దాఖలు చేయగా జై భారత్ పార్టీ తరపున అనిల్ రాజ్ రెండు సెట్ల నామినేషన్లు వేశారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ తరపున నగిరి శ్రీనివాసరావు, భారత చైతన్య యువజన పార్టీ తరపున మోటూరు అప్పలరాజు చెరొక సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. తెలగవలస జయరాం, బమ్మిడి శ్రీనివాస్, కర్ని వెంకటరమణమూర్తి, దట్టి వీరాస్వామిలు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారని అధికారులు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన వైకాపా అభ్యర్థి, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర -నరసన్నపేట: నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి, ధర్మాన కృష్ణదాస్ గురువారం నామినేషన్ పత్రాలు ఆర్.ఓకు దాఖలు చేశారు. స్థానిక ఆర్.ఓ కార్యాలయానికి తన సతీమణి, ధర్మాన పద్మప్రియ వెంటరాగా తన నామినేషన్ పత్రాలు ఆర్.ఓ, రామ్మోహన్‌రావుకు సమర్పించారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలు పరిశీలించిన ఆర్.ఓ, కృష్ణదాస్‌తో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే నా గెలుపుకు ముఖ్య కారణమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనయుడు, ధర్మాన రామలింగం నాయుడు, భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి అభ్యర్థిగా కాయ దుర్గారావు నామినేషన్

విశాలాంధ్ర -నరసన్నపేట: జాతీయ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థిగా కాయ దుర్గారావు గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, డా.మనజీర్ జిలానీ సమూన్‌కు పత్రాలు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలాకి మండలం, యాట్ల బసివలస గ్రామానికి చెందిన నేను నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీకాకుళం ఎం.పి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, నా గుర్తు బకెట్ అని తెలిపారు. నేటి కాలంలో యువతకు ఎటువంటి ఉపాధి లేకుండా నిరుద్యోగ సమస్యతో ఇబ్బందులకు గురి అవుతున్నారని, యువతరం సమస్యలు పరిష్కరించేందుకు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున నన్ను బకెట్ గుర్తుపై ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## 'దాసన్న' నామినేషన్‌కు తరలివచ్చిన జనం

విశాలాంధ్ర - నరసన్నపేట: పట్టణం మూడు రంగుల వైసిపి జెండాలతో కిక్కిరిసింది. ఇసుక వేస్తే రాలనంత జనంతో పేట జన సంద్రమైంది. ప్రచండ భానుడి భగభగలు ఒకవైపు ఇబ్బందులకు గురి చేస్తున్నా, జగనన్న పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, దాసన్న ర్యాలీ ముందుకు సాగింది. గురువారం సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ నామినేషన్ ఉత్సవానికి అత్యధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలు హాజరు కాగా, పోలాకి మండలం మబగాం గ్రామం నుండి కృష్ణదాస్ తన స్వగృహం నుండి బయలుదేరి, మార్గమధ్యంలో ముహూర్త సమయానికి నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం నరసన్నపేట మండలంలో మాకివలస, దేవాది, కోమర్తి జంక్షన్, సత్యవరం జంక్షన్‌కు చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న శ్రీకాకుళం ఎం.పి అభ్యర్థి,పేరాడ తిలక్‌తో పాటు వైసిపి సీనియర్ నాయకులు, ధర్మాన రామ్‌దాస్, యువనేత, డా.ధర్మాన కృష్ణచైతన్యలతో ప్రచార రథంపై స్థానిక ఆర్.ఓ కార్యాలయానికి జనంతో ప్రవాహంలా చేరారు.

## దాశరథిపురం లో పలువురు వైసిపి లో చేరిక

విశాలాంధ్ర-కొత్తూరు: కొత్తూరు మండలం దశరథీపురం గ్రామం నుండి గురువారం టీడీపీ పార్టీ ని వీడి వైసిపి పార్టీ లో చేరారు , చేరిన వారిని ఎంఎల్ఏ రెడ్డి శాంతి. పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ.లోకి ఆహ్వానించారు మాజీ సర్పంచ్ పా రిసిల్లి బయ్యాన్న ,యువ నాయకులు ఢిల్లీ జి సుందర నారాయణ తో పాటు పలువురు వైసిపి లో చేరారు